# ఉమ్మడి కుటుంబం

వై.కె.మూర్తి



విశ్వనాథంగారికి అయిదుగురు సంతానం. భార్య చనిపోయింది. ఇద్దరి కుమార్తెలకు ముందే పెళ్ళిళ్ళు చేసి పంపేశాడు. తర్వాత వరుసగా కుమారుల పెళ్ళిళ్ళు చేశాడు. కాకపోతే మూడోవాడి పెళ్ళి ఈ మధ్యనే జరిగింది. మూడో కోడలిపిల్ల వల్ల అని కాదు గానీ ఆమె కూడా రావడంతో అంతవరకు పెద్ద కోడళ్ళ మధ్య రాజుకుంటున్న చిరుతగాదాలు చివరికి గాలివాన అయ్యాయి.

"ఇంతవరకు ఉదయం పూట నువ్వు, రాత్రి పూట నేను వంట వండుతున్నాం. మరి ఈవిడ ఏం చేస్తుందట?" అంది రెండో కోడలు.

"కాఫీ కాచి ఇస్తుంది రెండు పూట్లా" ఎకసెక్కంగా అంది పెద్దకోడలు. ఆ మాట మూడో కోడలు చెవినపడనే పడింది.

"ఆ ఖర్మ కూడా నాకు పట్టదు. నేను మా ఇంట్లో ఏ పనీ చెయ్యను. మావాళ్ళు చేయించరు. ఇక్కడా అంతే" అంది విసురుగా.

"అక్కడికి మేం వంటమనుషులమా నీకు. దర్జాగా కూర్చుంటుందిట మహారాణిలా. ఇంత వరకు మేం చేసిన చాకిరీ చాలు. ఇకపై నువ్వు చెయ్యాల్సిందే వంటంతా" అంది పెద్ద కోడలు.

ఇవన్నీ విశ్వనాథంగారికి వినపడుతూనే ఉన్నాయి. కొత్తగా వచ్చిన మూడో కోడలిమీద పెద్ద కోడలు అలా మాట్లాడ్డం ఆయనకి నచ్చలేదు.

"ఇంత చిన్న విషయానికి అంత రాద్ధాంతం ఎందుకు? ఆ అమ్మాయి ఈ మధ్యనే కదా వచ్చింది. నాల్రోజులు పోతే తనే అలవాటుపడి పోతుంది. అంతవరకు ఓపిక పట్టండి" అన్నారు సౌమ్యంగా పైయిద్దరి కోడళ్ళనుద్దేశించి.

"మీకేం... మీరు చెప్తారు. ఇంటిల్లిపాదికీ చెయ్యలేక చస్తున్నాం. అయినా మీకు మూడో కొడుకుమీద ఉన్న ప్రేమ పెద్దాయన మీద ఎక్కడుంది లెండి" అంది ముక్కు ఎగపీలుస్తూ పెద్దకోడలు.

రెండ్రోజులు తర్వాత రెండోకొడుకు ధాం ధూం లాడుతూ వచ్చాడు. వెనకే అతని భార్య, పేపర్ చదువుకుంటున్నాడు విశ్వనాథంగారు. "నాన్నా ప్రతినెలా పాలకార్డు తేవడానికి అంతదూరం సైకిల్పై నేనే వెళ్ళాలా?" అన్నాడు. ఇంతచిన్న విషయానికి ఎందుకంత కోపగించుకున్నాడో తెలియదు.

"ఒరేయ్... ప్రతి నెలా నువ్వే వెళుతున్నావు. ఇప్పుడేంటి ఇలా అంటున్నావు. అయితే ఇప్పుడెవరిని తెమ్మంటావు?" అన్నారు.

"పెద్దాడికి స్కూటర్ ఉందిగా వెళ్ళి తెమ్మను" నాకు టైం లేదు. అయినా అంతదూరం వెళ్ళాలంటే పెట్రోలు ఎంతవుతుందో తెలుసా? అది నువ్వు ఇచ్చుకుంటావా?" అన్నాడు పెద్దబ్బాయి. "చెప్పండి" అని అతని భార్య వెనకనుంచి పొడవగా.

"నేను వెళ్ళి వస్తాను లేరా" అన్నారు విశ్వనాథంగారు.

"నిన్నేం వెళ్ళమనలేదు, చిన్నాడిని బస్సులో వెళ్ళి రమ్మను" అని విసురుగా వెళ్ళిపోయాడు పెద్దబ్బాయి.

"అన్నిటికీ నామీద పడుతున్నారు.

చిన్నాడినైనంతమాత్రాన అన్నీ నేనూ నేనే చెయ్యాలా... నాకూ పెళ్ళయింది. నా పెళ్ళాం ముందు చవటలా చూడకండి" అని తలవంచుకుని వెళ్ళిపోయాడు చిన్నబ్బాయి. విశ్వనాథంగారే వెళ్ళి వచ్చారు. నాల్రోజుల దాకా ఏ గొడవా లేదు. "హమ్మయ్య" అనుకుంటుంటే ఆరోజు అటో ఇటో తేలిపోవాలన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు అన్నదమ్ములు. ఇంతకీ విషయమేమిటి అంటే -

"పురోహితుడిని ప్రతిసారీ నేనే చూడాలా... ఇంట్లో ఇంకెవరికీ పట్టలేదా?" అన్నాడు పెద్దబ్బాయి.

"అమ్మ తద్దినం కదరా పెద్దాడా.... పెద్దకొడుకుగా...." "అక్కడికి ఆవిడ మీకు మాత్రమే అమ్మగదా.." ఎగదోసింది పెద్దకోడలు భర్తని.

"నాకు పురోహితుడి ఇల్లు తెలీదు" అన్నాడు రెండో కొడుకు. విశ్వనాథంగారికి సహనం పోయింది. తల్లికి తద్దినం పెట్టడానికి పురోహితుడిని పిలుచుకురావడానికి వంతులు వేస్తున్న కొడుకుల్ని చూడగానే అంత సహనమూర్తికీ కోపం ముంచుకొచ్చింది. అయినా తమాయించుకుని -

"ఆమె నా భార్య... ఆ విషయం నేనే చూసుకుంటాను కానీ, ఆ సమయానికైనా మీరు ఉంటారా?" అన్నారు శాంత స్వరంతో.


పెద్ద కొడుకు ఏదో అనే లోపలే "చూశారా... చూశారా... ఎలా అంటున్నారో... ఉంటారా అంటే వెళ్ళిపొమ్మనే కదా - ఇంకొక్క క్షణం ఈ ఇంట్లో ఉండద్దు. వెళ్ళిపోదాం పదండి" అంది పెద్దకోడలు.

రెండోకోడలు ఎప్పటినుంచో తయారుగా ఉన్నట్లుగా సినిమాల్లోలా సూట్‌కేస్ పట్టుకు వచ్చేసింది "మీరున్నా నేనుండను" అని భర్తతో అంటూ. విశ్వనాథంగారికి తన మాటలో తప్పే ముందో బోధపడలేదు. ఇంత చిన్న విషయానికి అంత గొడవ ఎందుకో అమాయకులు అర్థం కాలేదు.

"ఇంతకీ నేనేమన్నానని..."

"నాన్నా... పురోహితుడిని ఎప్పుడూ నేనే పిలవాలా అన్నాను గానీ కార్యాలు చెయ్యననలేదు కదా.... నీ మనసులో ఏదో ఉంది. అందుకే అలా, ఉంటారా.... ఉండరా అన్న ధోరణిలో మాట్లాడావు. ఈరోజే వెళ్ళిపోతాం, మరోసారి నీచేత ఆ మాట అనిపించుకోకుండా" అన్నాడు పెద్దబ్బాయి.


భార్య మోచేత్తో పొడిచేసరికి "నేను



## ఏమనుకోవాలి?

సినీఫీల్డులో గాసిప్స్ లేకపోతే ఆశ్చర్యపడాలి గాని గాసిప్స్ వుంటే ఆశ్చర్యపోయేదేముంటుంది? ఈషా మీద అల్లుతున్న కట్టుకథలన్నీ విన్నాను. అవి సహజం. అందమయిన అమ్మాయి ఇండస్ట్రీలో అడుగుపెడితే ఎలాంటి కథలల్లుతారో నాకు తెలుసు. ఈ విషయంలో 'ఈషా'ను నేను మందలించదలుచుకోలేదు. నాకిష్టంలేని పనేదీ తను చేయదు. తనేం చేసినా నేను కాదనను అంటోంది హేమమాలిని.

*(దీన్ని గ్రీన్ సిగ్నల్ అనుకోవాలా? రెడ్‌సిగ్నల్ అనుకోవాలా?)*



వెళ్ళిపోతాను మా అత్తగారింటి దగ్గరే ఓ పోర్షను ఖాళీ అయిందట" అన్నాడు రెండో కొడుకు.

విశ్వనాథంగారు మూడో కొడుకు వైపు చూశాడు. "ఇంతమంది వెళ్ళిపోతే ఈ అద్దె నేనెలా భరిస్తాను" అన్నాడతడు.

విశ్వనాథంగారు క్షణం మౌనంగా ఉండి "అదే నేనూ చెప్పేది, మీ సమస్యలేవీ పెద్దవికావు, అంత మాత్రాన ఇల్లు విడిచి వెళ్ళడం ఎందుకు. వెళ్ళిపోతే నాకెలా అని నేను దిగులుపడటం లేదు. నా పెన్షన్ డబ్బులు నాకున్నాయి. ఏ వృద్ధ సేవాశ్రమంలోనో చేరిపోతాను. మీగురించే నా బెంగ అంతా. ఇన్నాళ్ళూ ఓ మోస్తరు దర్జా జీవితానికి అలవాటు పడ్డారు. మంచి ఇల్లు, విడి గదులు, ఫ్రిజ్, టీ.వి., ఇతర విలాసాలు... ఇవి ఎలా సాధ్యపడ్డాయి? నా పెన్షన్‌తో మీ ముగ్గురి జీతాలు కలవడంవల్లనేకదా... ఇపుడు వేరు కాపురాలు పెడితే ఒక్కొక్కరి జీతంతో ఇంత హాయిగా జీవితం గడపగలరా? ఆలోచించండి అన్నారు.

మరి నువ్వెందుకు పెదనాన్నలతో కలిసి పోకుండా ఇక్కడికి వచ్చి స్థిరపడ్డావు?" మూడో కొడుకు అడిగాడు.

"స్వాతంత్ర్యానికి ముందు పరిస్థితులు, ఆ రోజులు వేరు; పొట్ట చేత్తో పట్టుకుని చెరో దారి మళ్ళాం. చివరికి ఎలాగో శ్రమించి ఈ స్థాయికి చేరుకున్నాం. కానీ ఇవాళ మీకు ఉద్యోగాలున్నాయి. అవి ఉన్న ఊళ్లోనే. ఆ సంగతి మరచిపోకండి. ఇవాళ్టి పరిస్థితులు వేరు అంటారా.... అది మీ ఇష్టం తండ్రిగా నేను చెప్పవలసింది చెప్పాను. ఆలోచించుకోండి" అంటూ కండువా దులుపుకొని పురోహితుడి కోసం బయలుదేరారు.

కొడుకులు పెళ్ళయ్యాక మొదటిసారిగా స్వంతంగా ఆలోచించడానికి ప్రయత్నించారు. ఇప్పటివరకూ మొదటి కొడుకూ, రెండో కొడుకూ వాళ్ళ వాళ్ళ భార్యల చేతుల్లో కీలు బొమ్మల్లా ఆడారు. ఈనాడు ఉమ్మడి కాపురాలు, వేరింటి కాపురాలు, వాటివల్ల కలిగే లాభ నష్టాలు బేరీజు వెయ్యడానికుపక్రమించారు. వాళ్ళ ఆలోచనలు ఇలా సాగాయి. ఉమ్మడిగా ఉంటే ఖర్చులు కలిసొస్తాయి. ఇంటి అద్దె, ఎలక్ట్రిక్ బిల్లు, పనిమనిషి జీతం, వచ్చేపోయే బంధువుల తాకిడి ఉమ్మడిగా భరించుకుంటూ వచ్చారు. ఇప్పుడు వేరే కాపురాలు పెడితే ప్రతి వాళ్ళు ఆ ఖర్చులు ఎవరికి వారే భరించాలి. ప్రతివాని వాటాకు వచ్చే ఖర్చు సుమారు రెట్టింపు కావచ్చును. అంతేగాదు అనారోగ్యం వచ్చినా, మరి ఏ ఇబ్బంది వచ్చినా ఆడతోడుకోసం ఉమ్మడి కుటుంబంలో వెతుక్కోన క్కర్లేదు. తలో పనీ చేసుకుంటే కాలం కలిసొస్తుంది. శ్రమ ఉండదు. ఎక్కడికి పోవాలన్నా ఇల్లు తండ్రికి అప్పగించి క్షణాల్లో మూడు కుటుంబాల వాళ్ళు వెళ్ళి రావచ్చును. అదే వేరింటి కాపురాలైతే పక్కింటికి కాలక్షేపానికి వెళ్ళాలన్నా ఇంటికి తాళం వేసుకువెళ్ళవలసిందే. ఉమ్మడి కుటుంబంలో అయితే వారి తరపు బంధువు లొచ్చినా ఒకటి రెండు పూటలకంటే ఉండరు. వేరు కాపురాలు పెట్టుకుంటే వచ్చిన బంధువులకు మరో రెండు రోజులుండమనక తప్పదు. ఇవన్నీ ఎవరికి వాళ్ళే భరించవలసి వస్తుంది. తండ్రి చెప్పినట్లు ఓ మోస్తరు దర్జా జీవితానికి అలవాటు పడిపోయారు. ఆ దర్జా నుండి ఒక్కసారిగా దిగజారిపోవడం ఎవరికేనా కష్టమే. రోజు రోజుకు పెరిగే ధరలకు తగ్గట్టు పెరగని జీతాలతో వేరు కాపురాలు పెట్టుకుంటే అప్పులపాలు కాక తప్పదు. వీలున్నంతకాలం కలిసి ఉండే అన్నదమ్ములు ముగ్గురూ ఎవరికి వారు ప్రతినెలా కొంత వెనకేసుకోవచ్చు. ఆ సొమ్ముతో దర్జా జీవితానికి కావాల్సిన హంగులు ఏర్పాటు చేసుకోవచ్చును. పిల్లలు పుట్టుకొస్తే ఉమ్మడిగా ఉంటే మరొకరి తోడుకోసం వెతుక్కోనక్కరలేదు. ముగ్గురూ కలిసి ఇవన్నీ ఆలోచించి ఉమ్మడిగా ఉండడానికే నిశ్చయించుకున్నారు. ఆ రాత్రి వాళ్ళ భార్యలతో కూడా చర్చించగా వాళ్ళకూ, ఉమ్మడిగా ఉండడమే మేలనిపించింది. తెల్లవారి విశ్వనాథంగారు కొడుకుల నిర్ణయం విని పరమానందభరితు లయ్యారు. ❋

